క్లుప్తంగా

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

దేవరకొండ : లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ ఆర్థిక సహకారంతో బుధవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ మండలం తూర్పుపల్లి కమ్యూనిటీ హాల్‌లో మలక్‌పేట యశోద ఆస్పత్రి సౌజన్యంతో వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంలో గుండె వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు, ఎముకలు, కంటి వైద్య నిపుణులు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

నందికొండలో బంద్ ప్రశాంతం



పాఠశాలను బంద్ చేస్తున్న నాయకులు

నాగార్జునసాగర్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాపై దాడులను ఖండిస్తూ నందికొండ మున్సిపాలిటీలో హిందూ ఐక్యత సంఘం ఆధ్వర్యంలో సోమవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, హోటల్స్, కిరాణం తదితర షాపులన్నింటిని మూయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేశ్‌జీ, రాందాస్, గణేష్, తంగరాజు, లక్ష్మణ్, ఎర్రబోయిన రాజుహనుమంతు, శ్రీనివాస్, గోపి, కోమల్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలి

పెద్దవూర : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు బుధవారం నిర్వహించనున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు కోరారు. ఈ పోటీలను ఏఐఎస్ఎఫ్ నాగార్జునసాగర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల, బాలకలకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మండల స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

స్త్రీ, పురుషులిద్దరూ సమానమే

రామగిరి(నల్లగొండ): స్త్రీ పురుషులిద్దరినీ సమానంగా చూడాలని ఎంజీయూ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, మైక్రో బయాలజీ ఇన్‌చార్జ్ డాక్టర్ కె.మాదురి అన్నారు. నల్లగొండ ఎన్జీ కాలేజీలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ మహిళా సమానత్వం దినోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఉపాధి, పని, వేతనంతో సహా అన్ని రంగాల్లో స్త్రీ పురుషుల మధ్య సమానత్వం తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి, మహిళా సాధికారికత ఇన్‌చార్జ్ డాక్టర్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు శివరాణి, సరిత, మహేశ్వరి, స్రవంతి, శిరీష, సావిత్రి, డాక్టర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

నేడు నిరసన దీక్ష

నల్లగొండ: విద్యా శాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండలో ర్యాలీ, నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలోని డీఈఓ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోడు భూములకు పట్టాలివ్వాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

మఠంపల్లి: మండలంలోని పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ప్రభుత్వం పట్టాలివ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు పాండునాయక్ కోరారు. మంగళవారం స్థానికంగా ఆ సంఘం నాయకులు, గిరిజనులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

కంకర పోశారు.. బీటీ మరిచారు



కంకర పరిచిన కొత్తబావి గ్రామ రోడ్డు



ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

- నిలిచిన కొత్తబావి రోడ్డు పనులు
- మూడునెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని హైదరాబాద్ రోడ్డులోని కొత్తబావి రోడ్డులోని నాంపల్లి, చండూరు, మునుగోడు మండలాలకు వెళ్లే రోడ్డు మార్గం కంకర తేలి ఉండడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ రోడ్డు మార్గం హైదరాబాద్ రోడ్డులోని పెట్రోల్ బంక్ నుండి కొత్తబావి గ్రామం మీదుగా జానిగాని తండా ఎక్స్ రోడ్డు వరకు కొండమల్లేపల్లి మండల పరిధిలోకి వస్తుంది. సుమారు 3కిలో మీటర్ల మేర ఈ రోడ్డు మార్గం కంకర తేలి గుంతలమయంగా ఉంది. గతంలో ఈ రోడ్డు మార్గం గుంతలుగా ఉండడంతో ఇటీవల కాలంలో రోడ్డు మంజూరయిందని, గుంతలను తవ్వి అదే కంకరను రోడ్డు వెడల్పుగా పోసి వదిలేశారు. ఇప్పుడు ప్రయాణికులు ఈ కంకర రోడ్డుపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా రోడ్డుపై కంకర పోసి మూడు నెలలు కావస్తోంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గం గుండా ఎక్కువగా ట్రాక్టర్లు, ఆటోలు, రైతుల వాహనాలు నిత్యం తిరుగుతంటాయి. ముఖ్యంగా ఆదివారం రోజు కొండమల్లేపల్లిలో నిర్వహించే పశువుల సంతకు ఈ మార్గం గుండా మునుగోడు, చండూరు, నాంపల్లి ప్రాంతాల నుంచి మేకలు, ఆవులను పలు వాహనాల్లో తీసుకెళ్తారు. కాని ఇలా కంకర తేలిన రోడ్డు మార్గంపై ప్రయాణం చేయడం నరకప్రాయంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక కొత్తబావి గ్రామప్రజలైతే నిత్యం ఇదే మార్గం గుండా వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇప్పటికీ లెక్క పెట్టలేనన్ని ప్రమాద ఘటనలు జరిగాయని గ్రామస్తులు అంటున్నారు. అయితే ఇటీవల ఈ రోడ్డు మార్గం మంజూరు కావడంతో గుంతలుగా ఉన్న రోడ్డును తవ్వి అదే కంకరను రోడ్డుపై పోసి వదిలేయడంతో ప్రయాణం చేసే వాహనదారులకు నరకప్రాయంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. మొత్తానికి ఈ రోడ్డుకు ఎప్పుడు మోక్షం వస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

కంకర తేలి ఉన్న రోడ్డుపై ప్రయాణం చేస్తుంటే నరకానికి ప్రయాణించినట్లు ఉంది. ఈ గుంతలమయంగా ఉన్న రోడ్డు పలు సమయాల్లో ఎన్నో ప్రమాదాలకు నిలయంగా మారింది. త్వరితగతిన ఈ రోడ్డును పూర్తి చేసినట్లయితే ప్రమాదాలను నివారించే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ రోడ్డు మార్గాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– పిల్లి రామస్వామి కొత్తబావి

త్వరలో పనులు ప్రారంభిస్తాం

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రం గుండా వెళ్లే హైదరబాద్–నాగార్జునసాగర్‌కు వెళ్లే రోడ్డు మార్గానికి ఆనుకొని ఉన్న కొత్తబావి ఎక్స్ రోడ్డు నుంచి నాంపల్లి మండం సుంకిశాల వరకు 6 కిలీమీటర్ల రోడ్డ నిర్మాణానికి రూ.12కోట్ల నిధులు మంజూరయ్యాయి. గతంలో ఈ రోడ్డు మార్గం మొత్తం గుంతలమయంగా ఉండడంతో రోడ్డును తవ్వి అదే కంకరను రోడ్డుపై పరిచారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

– శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఏఈ, చండూర్

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



తిరుమలగిరి(సాగర్) : విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

త్రిపురారం : పాఠ్య పుస్తకాల్లోని కఠిన అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి సూచించారు. మంగళవారం నిడమనూరు మండలంలోని తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఇంగ్లిష్ పాఠ్యాంశాల బోధనా విధానాన్ని తెలుసుకొని విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదిరెడ్డి, అనిల్‌కుమార్, రవీందర్‌రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యార్థుల్లో దాగిఉన్న సామర్థ్యాలను వెలికితీస్తూ విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని కొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, రాజవరం, నేతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో చదివిస్తూ, రాయిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివేది నిరుపేద విద్యార్థు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని గుణాత్మకమైన విద్యను అందించాలని సూచించారు. చదవడం, రాయడం రాని విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండలంలోని బోయగూడెం గ్రామానికి కర్నాటి కవితకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.48వేల చెక్కు మంజూరైంది. మంగళవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కవితకు ఆ చెక్కును అందజేశారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, వెంకన్న, జిల్లా కార్యదర్శి వడ్త్యా రాజు, అనుముల మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సునిత, ప్రధాన కార్యదర్శి రవీందర్, అంజయ్య, ఇస్రం, చంద్రయ్య, సైదులు, అక్కయ్య బాబు, షాబుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




చెక్కు అందజేస్తున్న యూటీఎఫ్ నేతలు

చికిత్స పొందుతూ మహిళ మృతి

మిర్యాలగూడ అర్బన్ : ఆపరేషన్ చేసిన అనంతరం గుండెపోటు రావడంతో ఓ మహిళ మృతిచెందిన ఘటన మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకుంది. మృతిరాలి బంధువు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం వీరభద్రపురానికి చెందిన గుంజ మంగ(40)కు గర్భసంచిలో గడ్డలు రావడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సోమవారం సదరు మహిళకు ఆపరేషన్ చేసిన తరువాత గుండెపోటు రావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కొద్ది సేపటి తరువాత మృతి చెందింది. దీంతో ఆ మహిళ మృతికి ఆపరేషన్ చేసిన మిర్యాలగూడ ఆస్పత్రి డాక్టర్ కారణమని ఆరోపిస్తూ మృతదేహంతో ఆస్పత్రి ఎదుట ఆందోళనకు సిద్ధమయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు ఆస్పత్రి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల పెద్దల సమక్షంలో మృతురాలి కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పడంతో మృతురాలి బంధువులు శాంతించారు. ఈ విషయై సదరు వైద్యుడిని వివరణ కోరగా గుండెపోటు వచ్చిన వెంటనే సకాలంలో హైదరాబాద్‌కు తీసుకెళ్లకపోవడంతో మృతిచెందిందని తెలిపారు.

హుజూర్‌నగర్‌లో బీజేపీ సభ్యత్వ వర్క్‌షాపు



మాట్లాడుతున్న చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వాన్ని భారీగా నమోదు చేయించాలని ఆపార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. మంగళవారం నేరుడుచర్ల మండల కేంద్రంలోని బీజేపీ సభ్యత్వ వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కొనసాగించాలన్నారు. అనంతరం బీజేపీ పట్టణ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌లుగా తాళ్ల నరేందర్‌రెడ్డి, ఉరిమళ్ల రామ్మూర్తి, వేమిరెడ్డి శంకర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్‌లుగా రాజేష్‌రెడ్డి, పవన్, సతీష్‌లను నియమించారు. సమావేశంలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్థసబోయిన విజయ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

నల్లగొండను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన పాలక వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నలగొండను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. అన్ని వార్డుల్లోని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మాదిరిగా హైడ్రా తీసుకొచ్చి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెరువుల ఆక్రమణలను తొలగించాలని కోరారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ ఖయ్యూంబేగ్ మాట్లాడుతూ పానగల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో 15 ఏళ్ల కిందట మురుగు కాల్వల నిర్మాణం కోసం సేకరించిన స్థలానికి ఇప్పుడు మున్సిపాలిటీ నుంచి నిధులు కేటాయించడం భారంగా మారుతోందన్నారు. కౌన్సిలర్ ఊట్కూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ మర్రిగూడలో గ్రామ కంఠం భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని కోరారు. అనంతరం చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూ పరిహారం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తామన్నారు. మౌలిక సదుపాయాల కోసం వార్డుకు రూ.50 వేల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఈ రాములు, ఇతర పాల్గొన్నారు.

దుమ్ము లేస్తున్నా పట్టించుకోరా?





కోదాడ- జడ్చర్ల రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి వద్ద వాహనాలు వెళ్తుంటే లేస్తున్న దుమ్ము

పెద్దవూర : మండల కేంద్రంలోని చిన్నవాగుపై జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయి. రెండు వంతెనలలో ఒకటి పూర్తికాగా పక్కనే మరో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీనికి రెండువైపులా కొంతదూరం కంకరపోసి బీటీ వేయకుండా వదిలేశారు. దీంతో ఆ ప్రదేశంలో వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము విపరీతంగా లేస్తోంది దుమ్ము లేవకుండా సంబంధిత కాంట్రాక్టర్ ట్యాంకర్లతో నిత్యం నీళ్లను పోయించాల్సి ఉండగా అదేమి పట్టడం లేదు. వంతెన నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి రెండువైపులా దుకాణాలు ఉన్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము లేస్తుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉందని, నిత్యం దుమ్మును పీల్చుతుండటంతో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వాపోతున్నారు. వాహనాలు వెళ్తున్న సమయంలో దుమ్ము ద్విచక్రవాహనదారుల కళ్లలో పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెన వరకు బీటీ రోడ్డు వేసి దుమ్ము లేవకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



కోదాడ- జడ్చర్ల రహదారిపై..

వేధింపులకు పాల్పడితే ఫిర్యాదు చేయండి



జ్ఞానేశ్వరీకి నియామకపత్రం అందజేస్తున్న కమిషనర్ ఎండీ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు లైగింక, మానసిక వేధింపులు ఎదుర్కొంటే అంతర్గత మున్సిపల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మంగళవారం అంతర్గత కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేశారు. కమిటీ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరీ అధ్యక్షతన ముగ్గురు సభ్యులైన వార్డు ఆఫీసర్లు వై.రాధ, పి.సరిత, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు పందిర్ల పద్మావతీలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2013 జూన్ 25న రూపొందించి చట్టం, రాష్ట్ర మున్సిపల్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ కమిటీని నియమించినట్లు తెలిపారు. గతంలో కమిటీ అధ్యక్షురాలు, ఆర్‌ఓ కళ్యాణి ఉండగా ఆమె బదిలీ కావడంతో ఆమె స్థానంలో జ్ఞానేశ్వరీని నియమించినట్లు తెలిపారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలని వినతి



మిర్యాలగూడ : ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు



దామరచర్ల ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ రైతువేదిక కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం ఏఓకు వినతిపత్రం అంజదేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి రూ.42వేల కోట్లకు గాను కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలెపల్లి గోవిందరెడ్డి, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని వెంకన్న, ఊర్మిళ, పద్మమ్మ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

దామరచర్లలో..

రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని దామరచర్ల మండల సీపీఎం కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రనాయక్, దయానంద్, ఖాజా మోహిద్దిన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దు



దామరచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

మిర్యాలగూడ : యువత గంజాయి మత్తుకు బానిసై భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దని ఏపీఎం దిలీప్‌కుమార్, ఆర్ఐ సురేందర్‌సింగ్‌లు అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం నుంచి దామరచర్ల చౌరస్తా వరకు ఉపాధిహామీ సిబ్బంది, టీఏలు, ఎఫ్‌ఏలు గంజాయి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనయ్య, శంకర్, మాధవి, సుధాకర్, కవిత, నాగమణి, సీతామహాలక్ష్మి, సునీత, రమణ, నగేష్, హనుమంతు, లావణ్య, సరస్వతి, శివనాగులు, శ్రీలత, బుజ్జి, జానకమ్మ, పార్వతి, సిబ్బంది, పాల్గొన్నారు.

ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని ఆందోళన



పెద్దవూరలో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

పెద్దవూర : దళితులు ఇచ్చిన ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పెద్దవూర ఎస్ఐని సస్పెండ్ చేయాలని మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నాగార్జున మాదిగ మాట్లాడుతూ దళితులు ఇచ్చిన ఫిర్యాదులను సానుకూలంగా స్పందంచకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి బాధితుల పక్షాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, నాయకులు చిలుముల దుర్గయ్య, నరేందర్, తరి పెద్దనాగయ్య, దోరెపల్లి మల్లయ్య, ముత్యాలు, వెంకటేశ్వర్లు, గోవర్థన్, విజేందర్, సత్యనారాయణ, సుమన్, శివ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని ధర్నా



ర్యాలీ నిర్వహిస్తున్న చిన్న సూరారం గ్రామస్తులు

నల్లగొండ రూరల్: నకిరేకల్–నల్లగొండ–నాగార్జునసాగర్ జాతీయ రహదారి 565పై నల్లగొండ మండలంలోని చిన్నసూరారం గ్రామస్తులు మంగళవారం ధర్నా నిర్వహించారు. రోడ్డు విస్తరణలో నివాసాలు, భూములు కోల్పోయిన 38 మంది బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తు ధర్నా చేపట్టారు. అనేకమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 38 మందికి కోటి రూపాయల నష్టపరిహారం రావాల్సి ఉందని, పరిహారం చెల్లింపులో హైవే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నష్టపరిహారం చెల్లించకపోతే కలెక్టరేట్ వద్ద వంటా వార్పుతో నిరసన చేపడతామన్నారు. మంత్రి, కలెక్టర్ తక్షణమే స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలో మాజీ సర్పంచ్ నారబోయిన నర్సింహగౌడ్, సైదులుగౌడ్, యాదయ్య, పూలమ్మ, మంగమ్మ, వెంకన్న, నాగయ్య, సైదులు, యాదగిరి, నవీన్, చంద్రయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కుర్మేడ్, గోడకొండ్ల తదితర గ్రామాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమంల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మట్టపల్లి క్షేత్రంలో..

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణుడికి పంచామృతాభిషేకాలు జరిపించారు. కార్యక్రమంలో ఈఓ నవీన్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.



చింతపల్లిలో ఉట్టి కొడుతున్న చిన్నారులు